# 7

## విజయవంతమైన మీ వివాహానికి ...

# సంభాషణలోని సమస్యలను పరిష్కరించుకొనుడి

సంభాషణ అనేది వివాహానికి ప్రాణాధారము వంటిది.[1] మంచి సంభాషణ లేకుండా వివాహమనేది సంతోషకరమైనది కాదు. చివరకు అట్టి వివాహము స్థిరముగా ఉండలేదు.

సుమారు రెండు సంవత్సరాల క్రితం వరకు నా భార్య ఇంటినుండి దూరముగా పని చేసేది. ఆమె సోమవారము వెళ్ళి శుక్రవారము సాయంత్రము తిరిగి ఇంటికి వచ్చేది. నేను ప్రతి రోజు సాయంత్రము ఆమెకు ఫోన్ చేసేవాన్ని. ఎందుకు? ఆమె చేస్తున్నదంతా సరియైన రీతిలో చేయమని చెప్పడానికో లేదా చాలా ప్రాముఖ్యమైన విషయాలు ఆమెకు చెప్పవలసినటుండియో కాదు. ఆమె కొరకైన నా ప్రేమను బట్టియే నేను ఆమెకు ఫోన్ చేసేవాడిని. మేము ప్రతిరోజు మాట్లాడాలనుకున్నాము వేరొక మాటలలో చెప్పాలంటే మా వివాహానికి అది అవసరమైనది మరియు మా బంధానికి కూడా అవసరమైనది ఎందుకనగా సంభాషణయనేది జీవాధారము.

సంభాషణయనేది నిజముగా సవాలుతో కూడినది. మాట్లాడువాడు తన యొక్క పూర్వస్థితిని బట్టి మాటలను తయారు చేస్తాడు. వినువాడు తన యొక్క అనుభవము మరియు జ్ఞానమును బట్టి వాటిని స్వీకరిస్తాడు. ఒక వేళ ఇద్దరి యొక్క నేపథ్యాలు విభిన్నమైనవైనట్లైతే సందేశము అపార్థము చేసుకొనబడును. నా కుటుంబము ఆస్ట్రేలియాలో నివసించినప్పుడు భోజన బల్లవద్ద మేము గనుక చేతి రుమాలైన నాప్‌కిన్ కొరకు అడిగితే అందరు మావైపు వింతగా చూసేవారు.

అదే విధముగా, వివాహములో సంభాషణయనేది చాలా కష్టమైనది. భార్యభర్తలు వేరు వేరు కుటుంబాలలో పెరిగియుందురు మరియు వేరు వేరు సంస్కృతి ఆచారాలను వేరు వేరు సంభాషణ అలవాట్లను కలిగియుంటారు; అందుకనే వారు ఒకరినొకరు అర్థము చేసుకొనుటలో ఇంబ్బందిని కలిగియుందురు.

భార్యభర్తలిరువురు ఎలా ప్రభావవంతమైన సంభాషణను కలిగియుందురు? వివాహములో మంచి సంభాషణ కొరకు కావలసినదేమిటి?

### సంభాషణ కొరకై నిబద్ధత

మొదటిగా, మంచి సంభాషణ కొరకు నీవు నిబద్ధత కలిగియుండవలసినవాడవై యున్నావు. వివాహము విజయవంతమైనదిగా ఉండాలంటే, భార్యభర్తలిరువురు ఒకరుతో ఒకరు మాట్లాడవలసినవారై యున్నారని తప్పక గుర్తించాలి.

భర్తలు తమతో ఎక్కువగా మాట్లాడరని తరచూ అనేక మంది భార్యలు ఫిర్యాదు చేస్తుంటారు కాబట్టి, పురుషులకు పైన చెప్పిన సలహా అవసరమైయున్నది. ఒక పురుషుడు నేను భాగానే కావలసినంతగా మాట్లాడుచున్నానని అనుకొనవచ్చు; భార్యభర్తలు ఒకరితో ఒకరు ఇంకా ఎక్కువగా మాట్లాడాలని భావించినట్లైతే అతను/ఆమె యొక్క కోరికను మరియు

అవసరాన్ని తీర్చవలెను.

## ప్రేమ పూర్వకమైన వాతావరణము

రెండవదిగా, సరియైన సంభాషణ కొరకు సరిపడే వాతావరణము ఏర్పడవలెను. ఒక పురుషుడు గానీ స్త్రీగానీ ప్రతికూలమైన వాతావరణములో నివశిస్తూ ఎల్లపుడూ విమర్శకు లోనవుతుంటే ప్రతి మాట కూడా దోష నివారణ కొరకు సూక్ష్మముగా పరీక్షించబడినప్పుడు సంభాషణయనేది ఆటంకపరచబడును. అటువంటి పరిస్థితులలో ఉన్న వ్యక్తి తన యొక్క వ్యక్తి గతమైన ఆలోచనలను త్వరగా పంచుకొనుటకు ఇష్టపడును. సంభాషణను ప్రోత్సహించడానికి ఇంటిలో కావలసిన వాతావరణమేమిటి?

(1) ఒక జంటగా, మీరు రెండు వర్గాల వారును ఏ భయము లేకుండా మరియు తిరాస్కారమునకు గురికాకుండా తమ భావాలను వ్యక్తపరచుకొనగలిగితే ఒక అంగీకారయోగ్యమైన వాతావరణమును అభివృద్ధి చేసుకొనవలసిన వారైయున్నారు.

(2) మీ గృహం మంచి వాతావరణం కలిగియుండాలి. మీ వివాహములో వివాహ భాగస్వాములు ఇరువురును ఒకరి యొక్క ఆలోచనలను ఒకరు వినగలిగి ఒకరినొకరు ఆమోదయోగ్యమైనవారుగాను మరియు ప్రాముఖ్యమైనవారిగాను, సమానమైనవారిగాను, మరియు తెలివైనవారిగా అంగీకరించవలసినవారైయున్నారు.

## వినగల నైపుణ్యమును వృద్ధి చేసుకొనుట

మూడవదిగా, మీరు మీ వినికిడి నైపుణ్యమును పెంచుకొనుటకు తప్పక ప్రయత్నించవలెను. మీరు ప్రభావవంతముగా ఎలా వినగలరు? వాస్తవంగా మీరు ఏదైన విషయాన్ని వినేటప్పుడు రెండు విషయాల కొరకు వినండి: అని చెప్పబడినదానిలో వాస్తవ విషయము, మరియు చెప్పబడిన ఆ మాటల యొక్క భావోద్వేగము చెప్పబడినదేదో వినాలి మరియు దానికంటే ఎక్కువగా చెప్పబడిన దానిని ఆలకించాలి. ఎందుకొరకు మరియు ఎలా (భావోద్వేగ సంబంధమైనది) చెప్పబడినదో వినాలి. ప్రజలు తాము ఎన్నుకున్న మాటలలోనే కాక వారి యొక్క స్వరముతో, వారి మాటల మధ్య విరామాలతోను, మరియు వారి “శరీర భాష”తోను వివిధ రకాల మాటలను భావాలను వ్యక్త పరుస్తూ సంభాషించెదరు. ఒకడు చెప్పిన దానిలోని సందేశము వాని యొక్క ముఖములోను, చేతులలోను, దేహరీతిలోను మరియు మొత్తము దేహములోను వ్యక్తపరచబడుతుంది.

వాస్తవాలను గ్రహించడానికి, మరియు దానిని తెలుసుకొనుటకు మీ భార్య లేదా భర్త చెప్పుచున్నదేదో సాధ్యమైనంత ఖచ్చితముగా తెలుసుకొనుటకు[2] వారి మాటలను వినుట మరియు వాటిని అర్థము చేసుకొనుటయును చాలా ప్రాముఖ్యమైనది. ఏది ఏమైనప్పటికిని నీవు కేవలము వారి మాటల యొక్క భావోద్వేగాలకు ఆసక్తి చూపిన యెడల వారి సందేశము యొక్క ప్రాముఖ్యమైన భాగాన్ని కోల్పోవచ్చును.

ఇంకా, నీవు వారిమాటలను జాలితోను వినవలసినవాడవైయున్నావు. ఆమె సందేశము యొక్క భావోద్వేగ స్వరమును మాత్రమే వినక ఆమె యొక్క భావాలను నీవు పంచుకొనుచున్నావని ఆమె తెలుసుకొనే విధముగా ప్రతిస్పందించవలెను.

వాస్తవానికి మీరు మీ పూర్ణమనస్సుతోను వినవలసినవారై యున్నారు:

(1) మీ *చెవులతో* వినాలి – మీ ప్రియమైన వారేమి చెప్పుచున్నారో ఖచ్చితముగా వినవలసినవారై యున్నారు.

(2) మీ *కన్నులతో* – మీ భాగస్వామి ఏమి చెప్పుచున్నది, ఎలాగు చెప్పుచున్నదో, మీ కన్నులతో చూడవలెను. చెప్పబడినదాని వెనుక దాగియున్న దానిని తెలియపరచు కను సైగలను స్వీకరించుటకు నీ కన్నులతో వారిని చూడవలెను.

(3) మీ *హృదయములో* – మీ భాగస్వామి ఏవైతే భావాలను కలిగియున్నాడో వాటిని మీరు పంచుకొనుటకు మీరు మీ హృదయమును అనుమతించవలెను.

(4) మీ *చేతులతో* – మీరు ప్రేమించుచున్నారనే వాస్తవాన్ని వారికి రూఢిగా తెలుపుచూ నీ భార్యతోనేగానీ, నీ భర్తతోనే గాని మాట్లాడేటప్పుడు ఆమెను/అతనిని మీ చేతులతో స్పర్శించుట మంచిది.

(5) మీ *నోటిలో* – మీరు మీ భాగస్వామి పై కలిగిన చింతను గూర్చి ఆమెకు హామీనిస్తూ తిరిగి ఆమెకు మీ నోటితో సమాధానము ఇవ్వవలెను.

## విభిన్న రకాల సంభాషణ శైలిని అంగీకరించుట

నాలుగవదిగా, మీరు మీ భాగస్వామి వేరు వేరు సంభాషణ శైలులను కలిగియుందురనే వాస్తవాన్ని అంగీకరించవలసినవారై యున్నారు. నీవు నీ యొక్క లింగ భేదము, వ్యక్తిత్వము, చదువు, మరియు గత అనుభవాలచే ప్రభావితము చేయబడిన నీ సొంత సంభాషణ శైలిని అభివృద్ధి పరుచుకొని యుండవచ్చు. అటువలే నీ భాగస్వామి తన సొంత శైలిని కలిగియుండి – దానినే అభివృద్ధి చేసుకొనియుండవచ్చు.

మీ భార్య బహుశ ఒక ఇంటిలో దాదాపు ప్రతి ఒక్కరు కేకలు వేసేవారిగా యుండే కుటుంబమునుండి వచ్చియుండి యుండవచ్చును. ఆ కుటుంబములో వారు సంతోషముగా నున్ననూ, లేదా దుఃఖముగా నున్ననూ ఒకరియెడల ఒకరు గట్టిగా అరుస్తూ మాట్లాడేవారిగా యుండియుండవచ్చు కానీ ఇతరులకు వారి ప్రవర్తన లేదా వారు అరిచే విధానము వీరు పిచ్చివారు అనుకొనే విధముగా ఉండి ఉండవచ్చు.

కానీ వారికి గట్టిగా మాట్లాడుటయనేది సామాన్యమైన విషయము. అది వారు మాట్లాడుకొనే విధానము మీ భాగస్వామి వచ్చిన కుటుంబము అటువంటిదైతే మీరు ఆశ్చర్యపడకూడదు. మీ భాగస్వామి ఆ అలవాటును నియంత్రించుకొనుటకు ప్రయత్నించిననూ పాత అలవాట్లను విడిచిపెట్టుటయనేది కష్టముతో కూడినది. నీవు కేవలము మీ భాగస్వామి యొక్క మాట్లాడే శైలిని అంగీకరించుట నేర్చుకొనవలెను.

అదనముగా, వివాహములో సమస్యలనేవి స్త్రీ పురుషులు వేరు వేరు సంభాషణ శైలిని కలిగియుండుటయనే వాస్తవాన్ని బట్టి తలెత్తుతుంటాయి. సామాన్యముగా స్త్రీలు ప్రజలను గూర్చియు వారి యొక్క సమస్యలను గూర్చియు చర్చించాలనుకుంటారు. సంభాషణయనేది ఒకరి యొక్క భావాలను ఒకరు పంచుకొనుటయైయున్నదని నమ్ముచున్నారు. పురుషులు సామాన్యముగా ఆటలు, రాజకీయాలు, మరియు తాజా సమాచారమును గూర్చి మాట్లాడటానికి ఇష్టపడుచూ సంతోషమనేది వాస్తవాలను అందించటానికి మరియు సమస్యలను పరిష్కరించ టానికి ఉపయోగించబడాలనే నమ్ముతారు. సాధారణంగా, స్త్రీ పురుషులు వేరు వేరు స్థాయిలలో మాట్లాడుతారు.

ఒకసారి నా భార్య తనకు కలిగిన ఒక సమస్యను గూర్చి చెప్పుచున్నది. నేను ఆమె యొక్క మాటలను వింటూ వాటికి స్పందిస్తూ జాలిపూర్వకముగా అయ్యో, అలాగా చూ చూ అనే సంజ్ఞలను చేస్తూ ఆమె యెడల భాగానే స్పందించాను అనుకుంటున్నాను. కానీ నేను వ్యక్తపరచిన ఆశ్చర్యము మరియు హవాభావాలకు నీరసించింది. నేను సరిగా జాలిపడుట లేదని నన్ను నిందించింది. అందుకు "నేనేమి చేశాను" అని అడిగాను. "నేను వింటున్నాను, సమస్యను గూర్చి ప్రస్తుతము నేనేమి చేయలేను కాబట్టి నేనేమి చేయగలనో చెప్పు" అని అన్నాను. "నీవు ఏమి చేయవలసిన అవసరము లేదు! నీవు ఏదైన చేయాలని చెప్పుటలేదు" అని ఆమె సమాధానమిచ్చింది "అయితే నేనేమి చేయాలి?" అని అడిగాను. నీవు ఏమని చెప్పాలో నేను నీకు చెప్పుతాను: "శార్లెట్ నీవు ఒక సమస్యను కలిగియున్నావు కదా" అని చెప్పవచ్చును అనెను.

అది వినుటను గూర్చి నేను నా జీవితములో ఎన్నడును పొందని ఒక మంచి సలహా. అందరు నేను తన సమస్యలను పరిష్కరించి అన్నింటిని సక్రమంగా చేసుకొనుటకు ఆమెకు నేను సహకరించాలని కోరుకుంటున్నదని అందరూ నాపై ఫిర్యాదు చేస్తుందని అందరు పురుషులవలే అనుకున్నాను. అయినను తన సమస్యలను గ్రహించి జాలిపడుచూ "నీవు నిజముగా సమస్యను కలిగియున్నావు కదా?" అనే జాలి మరియు ప్రేమ పూర్వకమైన స్వరమును మాత్రమే వినాలనుకుంటుంది. అటువంటి మాటను వింటే ఆమెకు సంతోషముగా ఉంటుంది. అటువంటి సందేశము సంతృప్తికరమైన ప్రయోజనాలతో పంపించబడింది మరియు స్వీకరించబడింది.

భార్యలు విభిన్నమైన రీతిలో సంభాషిస్తారని, వారి యొక్క సంభాషణలోని తేడాలను అంగీకరించవలెనని పురుషులు గమనించవలసినవారైయున్నారు. వారి భార్యలేమి చెప్పుచున్నారో విని దానికి సరియైన రీతిలో స్పందించాలి.

## సూత్రాలను పాటించుట

వారు వివాహము చేసికొన్నప్పుడు వారి మధ్య జరుగు వివాధాలను, చర్చలను నియంత్రించగల నియమాలను మరియు సూత్రాలను తప్పక అంగీకరించవలసిన వారైయున్నారు.

### వేరే అంశాలను గూర్చి మాట్లాడండి మరియు అంతరాయం కల్గించకండి

సంభాషణయనేది ఒక వైపు మాత్రమే జరిగేదిగా ఉండకూడదు రెండు వర్గాలవారును పాల్గొనాలి. పిల్లలు స్కూల్‌కి వెళ్ళటం ప్రారంభించినప్పుడు వారు కొన్ని ప్రాముఖ్యమైన నియమాలు నేర్చుకుంటారు: అదే వేరే విషయాలు మాట్లాడండి, ఒకరి తరువాత ఒకరు క్రమముగా మాట్లాడాలి. ఒకరు మాట్లాడేటప్పుడు ఇంకొకరు జాగ్రత్తగా వినాలి. ఇవన్నీ పిల్లలు స్కూల్‌లో నేర్చుకుంటారు.

ఈ నియమానికి చాలా సన్నిహితమైన సంబంధము కలిగిన ఒక ప్రాముఖ్యమైన నిబంధన కలదు. అది: అంతరాయం కల్గించవద్దు! ఆమె గానీ లేదా అతను గానీ ఏం మాట్లాడాలనుకుంటున్నారో నీకు తెలిసినప్పటికిని ఆమె లేదా అతను నీవు మాట్లాడుటకు ముందు ఎంత సేపు మాట్లాడిననూ ఆమె లేదా అతను చెప్పవలసినదంతయూ చెప్పనీయ్యవలెను,

అప్పటివరకు నీవు ఆ మాటాలకు అంతరాయం కల్గించక వినవలెను.

### తొందర పడి మాట్లాడకు లేదా కోపంతో మాట్లాడకు

"నా ప్రియ సహోదరులారా, మీరీ సంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటాలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెనని" యాకోబు చెప్పాడు (యాకోబు 1:19బి). సామెతలు 14:29 ఈ విధముగా చెప్పుచున్నది. "దీర్ఘశాంతముగలవాడు మహావివేకి ముంగోపి మూఢత్వమును బహుమానముగా పొందును." నీకు కోపము కలిగించే దాని యెడల స్పందించే ముందును 10 అంకెలను లెక్కబెట్టుము అనేది ఇంకను మంచి సలహాగానే ఉంది. నీవు భాగస్వామితో జాగ్రత్తగా మాట్లాడకపోతే నీవు నీ భాగస్వామికి కోపపూరితమైన మాటలతో సమాధానమిస్తే అవి వారిని గాయపరచి, అసహ్యమైన గాయాలను మిగల్చవచ్చు.[3] "Angry Words" అనే ఈ క్రింది పాటలో ఈ విషయమును గూర్చి మంచి సలహా ఇవ్వబడింది:

> నియంత్రణలేని నాలుకనుండి ఎన్నడూ కోపపూరితమైన మాటలను జారనివ్వకు, అది పెదవులను మలినము చేయుటకు ముందు హృదయము వాటిని బాగుగా పరిశోధనము చేయనియ్యుడి.
>
> ప్రేమయనేది చాలా స్వచ్ఛమైనది మరియు పరిశుద్ధమైనది స్నేహమనేది ఇంకనూ పవిత్రమైనది అతి వేగముగా, చింతలేకుండా సమయాలను నిర్జీవము చేయును మరియు పాడుచేయును.
>
> కోపపూరితమైన మాటలు తేలికగా మాట్లాడాలి. చేదు ఆలోచనలు కఠినముగా కదిలించ బడును జీవితము యొక్క ప్రకాశవంతమైన సంబంధాలు ఒక చిన్న కోపపూరితమైన మాటతో విరిగిపోవును.[4]

భార్యాభర్తల మధ్య వాగ్వాదం కొనసాగుతున్నప్పుడు మరొక సమయము కొరకు దానిని వాయిదా వేయుట మంచిది. నీవు, నీ భాగస్వామి ఒక విషయమును అంగీకరించకపోతే దానిని మరొక ప్రత్యేక సమయములో చర్చించుకోవడానికి సమయాన్ని నిర్ణయించుకొనండి.

### ప్రోత్సాహకరమైన మాటలను పలకండి

ఇతరులకు మేలుకలుగునట్లు లేదా క్షేమాభివృద్ధి కరమైన మాటలనే మాట్లాడమని పౌలు క్రైస్తవులకు చెప్పియుండెను (ఎఫెసీయులకు 4:29). ప్రోత్సాహకరమైన మాటలను పలుకుట యొక్క అవసరాన్ని సామెతల గ్రంథములో ప్రత్యేకపరచి చూపబడింది:

> కత్తిపోటువంటి మాటలు పలుకువారు కలరు.
> జ్ఞానుల నాలుక ఆరోగ్యదాయకము (12:18).
>
> సాత్వికమైన నాలుక జీవవృక్షము
> దానిలో కుటిలత యుండినయెడల ఆత్మకు భంగము కలుగును (15:4).
>
> సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దానివలన సంతోషము పుట్టును
> సమయోచితమైన మాట యెంత మనోహరము! (15:23)!

సమయోచితముగా పలుకబడిన మాట
చిత్రమైన వెండి పళ్ళెములలో నుంచబడిన బంగారు పండ్లవంటిది (25:11).

భార్యభర్తలిరువురు వారి యొక్క సంభాషణ యొక్క అంతిమ లక్ష్యము ఒకరినొకరు ప్రోత్సహించుకొనుటయనేదే అని నిశ్చయించుకొనవలసినవారై యున్నారు. మీ సంభాషణ ఒకరినొకరు ప్రోత్సహించునదై యున్నదో లేదో దృఢపరుచుకొనుటలో ఈ క్రింది మార్గదర్శకత్వాలకు విధేయులైయుండండి.

*ఎన్నడును మీ భాగస్వామిని ఎగతాళి చేయరాదు.* ఏదైన విషయాన్ని మేలైన రీతిలో చేయుమని మీ భాగస్వామికి చెప్పుటకు ఒక నిర్మాణాత్మకమైన విమర్శకలదు. అయినప్పటికి విమర్శ చేసేవానికి అది నిర్మాణాత్మకమైనదిగా కనిపించిననూ ఆ విమర్శను పొందేవారికి అది నాశనకరమైనదిగా లేదా బాధకరమైనదిగా తోచవచ్చు. కాబట్టి ఒక మంచి సూత్రమేమనగా నీ భాగస్వామిని ఎన్నడును విమర్శించకండి. విమర్శ లేదా ఎగతాళియనేది ఆరోగ్యకరమైన సంభాషణను కనుమరుగు చేయును!

*మీ భాగస్వామిని ఘనపరుచుడి.* వినాశనకరమైన మాటలను నిరోధించుటయే కాదు కానీ క్రైస్తవ జంట తరచూ ఒకరినొకరు ఘనపరుచుకుంటూ అభినందించుకుంటూ ఉండవలెను. ఉదాహరణకు, భర్త భార్యను ఆమె చేసిన వంట విషయములోను తననూ ఆకర్షించే విషయములోను ఆమెను పొగడవలెను. అటువలే భార్య భర్త యొక్క కష్టపడి పనిచేసే తీరును, కావలసినవి సంపాదించుకొనుచూ ఇంటిని అన్నింటిని చక్కబెట్టుక్రమాన్ని అభినందించవలెను; పొగడవలెను. ఒకనికి తన భార్యయే గొప్ప అభిమాని అగుట అదృష్టం.[5]

*తరచూ కృతజ్ఞతను వ్యక్తపరుచు.* "కృతజ్ఞతలు" అని నీవు అంత తరుచుగా చెప్పలేవు. నీ భార్య ఏమి చేసిననూ చివరికి అది ఆమె బాధ్యతయైననూ నీవు దానిని అభినందించవలసిన వాడవైయున్నావు.

## నీ మాటలను జాగ్రత్తగా ఎంచుకొనుము

తమకు వివాహము జరిగినది కాబట్టి తమ ఇష్టము వచ్చినవి ఇష్టము వచ్చిన విధానములో వ్యక్తపరచవచ్చును అని భార్యభర్తలు అనుకొనకూడదు. బైబిల్లో జ్ఞాపకము చేయబడిన హెచ్చరికయైన "మీ సంభాషణ ఉప్పువేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనీయుడి" (కొలొస్సయులకు 4:6) అనునది వివాహమైన వారికి మరియు వారి సంభాషణకు అన్వయించబడినది. ఉదాహరణకు ఏదైనా విషయములో నీవు ఆమెతో లేదా అతనితో విభేదించినప్పుడు ఆ సమస్యను చెడ్డదిగా ఎంచుకొనుటకు బదులు ఆ సమస్యను తీర్చుటకు సహకరించు. ఆ సమస్యను గూర్చి నీ అసలు ఉద్దేశమును వ్యక్త పరుచుటకైన మార్గము కొరకు అన్వేషించండి!

## సరియైన సమయమో కాదో చూసుకొనండి

ఇరువర్గాలవారు ఉపశమనముగా ఉండి విశ్రాంతి పొందుచున్నప్పుడు చిరాకు లేకుండినప్పుడు చర్చించవలసిన విషయాలపై ఇద్దరునూ దృష్టి సాధించుటయనేది జరిగినప్పుడు మంచి సంభాషణయనేది చోటు చేసుకొనును. భార్య తన రోజును గూర్చి

భర్తతో ఫిర్యాదు చేసేముందు ఇంటికి వచ్చిన భర్త తన పని భారమునుండి ఉపశమనమును పొందేంతవరకు ఆగవలెను. భర్త భార్యతో మాట్లాడవలసినదేదైన ఉంటే అతను పిల్లలు నిద్రపోయేంతవరకు వేచ్చియుండి అటు తరువాత ఇద్దరును మాట్లాడకొనవచ్చును. భార్య భర్తలు మాట్లాడుకొనుటకు కావలసిన సమయాన్ని నియమించుకొనవలెను. ఒక మంచి అవకాశమేదనగా ఇంటిలో కుటుంబ సభ్యులంతా భోజనం చేసి విశ్రమించినప్పుడు వారు చక్కగా తమ మనస్సునందున్నవి ఒకరితో ఒకరు మాట్లాడుకొనవచ్చును.

## ముగింపు

పైన చెప్పిన ప్రమాణాల చొప్పున జీవించుట కాస్త అసాధ్యమైనదిగా ఉండవచ్చు. నాలుకను అదుపుచేయుట చాలా కష్టము (యాకోబు 3:1–12). ఏది ఏమైనప్పటికిని ఈ పాఠములో వివరించబడిన సంభాషణ విధానములోని నైపుణ్యాలను అనుసరించుటకు భార్యభర్తలు విధేయులై యుండవలసినవారైయున్నారు. “నీ మాటలనుబట్టి నీతిమంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలనుబట్టియే అపరాధివని తీర్పునొందుదువు” అని యేసు చెప్పాడు (మత్తయి 12:37). ఒక గృహములో ఉపయోగించిన మాటలపై ఆధారపడి ఆ గృహము నిలుచును – లేదా పడిపోవును, రక్షించబడను, లేదా నశించును.

సంభాషణయనేది సవాలుతో కూడినది, అర్థము చేసుకొను ఓపిక, మరియు ప్రయత్నము తప్పక యుండవలెను. ఏది ఏమైనప్పటికి, భార్యభర్తలు అనేవారు ఒకరితో ఒకరు ప్రభావవంతముగా మాట్లాడుకొనగలిగితే వారు వారి మధ్య తలెత్తు సమస్యలను పరిష్కరించుకొనగలరు.

---

సూచనలు

[1]వివాదాలను గూర్చి ముందుగా సలహాలకై నా దగ్గరకు వచ్చి “వివాహమును గూర్చి జాగ్రత్తగా ఉండవలసిన అతి ప్రాముఖ్యమైన విషయమేమిటని” అడిగితే అది “సంభాషణ” అని చెప్పెదను అని హెచ్ నార్మన్ వ్రాసాడు. (H. Norman Wright, *So You're Getting Married* [Ventura, Calif: Regal Books, 1985], 137.) [2]కాబట్టి ఈ కారణముచేత, నీవు జాగ్రత్తగా వినవలెను. అలాగే విన్నది నీకు అర్థమైనదని తెలియజేయుటకు ప్రశ్నించవలెను. అలాగే మాట్లాడేవారికి అంతరాయము కలుగకుండా మీరు స్పందించవచ్చు. “నీవు సరిగానే విన్నావా?” “నీవు చెప్పావా ... ?” లేదా “నీవు దేనిని గూర్చి మాట్లాడుచున్నావో స్పష్టముగా మరియొకసారి విననివ్వండి అని అడగవచ్చు.” [3]“తొందరపడి మాట్లాడకు, సాదవకాశములో పశ్చాతాపపడండి” అని మరొక పురాతన సామెత హెచ్చరించుచున్నది. [4]H. R. Palmer, “Angry Words,” *Songs of the Church,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishers, 1977). [5]నా భార్య మంచి మాదిరి, నేను ప్రసంగించడము ముగిసిన తరువాత ఆమె “నీవు ఇంకా నా ప్రియమైన ప్రసంగికుడవు” అని తరచూ అంటుంది.